RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

Malkajgiri | Volume: 2 | Issue: 319 | Saturday, March 15, 2025 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 319 | శనివారం, మార్చి 15, 2025 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చఛార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331

# కన్నుల పండువగా నరసింహుని తెప్పోత్సవం...



**ధర్మపురి :** జగిత్యాల జిల్లాలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి (యోగ)డోలోత్సవం, తెప్పోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. సాయంత్రం వేళలో గోధూలి సమయాన స్వామివారిని అందంగా అలంకరించిన సేవ లపై ఆసీను లు చేసి మేళతాళాలతో భక్తజనం తోడురాగా స్థానిక (కోనేరు )బ్రహ్మ పుష్కరిణి తీసుకువచ్చి కోనేరులో గల హంస వాహనంపై స్వామివారిని ఐదు ప్రదక్షిణలు చేసి తెప్పోత్సవం నిర్వహించగా భక్తజనం స్వామివారి ని అనుసరిస్తూ గోవింద నామ స్మరణలతో స్వామివారలకు బుక గులాలు చల్లి మొక్కులు చెల్లించారు. అనంతరం కోనేరు లో మధ్యగల భోగ మండపంలో స్వామివారిని అసిను లు చేసి డోల లూగించ డోలోత్సవం జరిపారు. స్వామి వారిని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చి ఉత్సవం అనంతరం స్వామివారిని బారులు తీరి డోలోత్సవ స్వామిని దర్శించుకొని మొుక్కులు చెల్లించుకున్నారు. డీఎస్పీ రఘుచందర్ నేతృత్వంలో సిఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 ల మంది పోలీసుల తోఎస్ఐ లు ఉదయ్ కుమార్,శ్రీధర్ రెడ్డి, సతీష్, ఉమా సాగర్ లు భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వాహక అధికారి సంకటల శ్రీనివాస్ ఎప్పటికప్పుడు భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించారు. సాయంత్రం వేళలో గోధూలి సమయాన స్వామివారిని అందంగా అలంకరించిన సేవ లపై ఆసీను లు చేసి మేళతాళాలతో భక్తజనం తోడురాగా స్థానిక (కోనేరు )బ్రహ్మ పుష్కరిణి తీసుకువచ్చి కోనేరులో గల హంస వాహనంపై స్వామివారిని ఐదు ప్రదక్షిణలు చేసి తెప్పోత్సవం నిర్వహించగా భక్తజనం స్వామివారి ని అనుసరిస్తూ గోవింద నామ స్మరణలతో స్వామివారలకు బుక గులాలు చల్లి మొక్కులు చెల్లించారు.

# గ్రూప్-3 ఫలితాలు విడుదల



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షా ఫలితాలను విడుదల చేసింది. మొత్తం 2లక్షల 49వేల 557 మందికి సంబంధించిన జనరల్ ర్యాంకులతో పాటే ఫైనల్ కీని సైతం విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెల 10న గ్రూప్ 1, 11న గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 3 ఫలితాలను శుక్రవారం విడుదల చేసింది. ఈ సారి గ్రూప్ 3లో పురుషులు సత్తా చాటారు. 400 మార్కులకు జరిగిన పరీక్షలో ఓ అభ్యర్థి 339.239 మార్కులు సాధించారు. మొదటి పది ర్యాంకుల్లో కేవలం ఒక్కరు మాత్రమే మహిళ కాగా మొదటి 50 ర్యాంకుల్లో కేవలం 4 మహిళలే ఉండటం గమనార్హం. 2022 డిసెంబర్ లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగా 5 లక్షల 36వేల 400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది నవంబర్ 17,18 తేదీల్లో నిర్వహించిన పరీక్షకు 50.24 శాతం అంటే 2 లక్షల 67వేల 921 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. వీరిలో 18 వేల 364 మంది ఓఎంఆర్ ఇన్ వ్యాలీడ్ కాగా 2 లక్షల 49వేల 557 మంది జనరల్ ర్యాంకులను టీజీపీఎస్సీ ప్రకటించింది. జనవరి 8న గ్రూప్ 3 ప్రాథమిక కీ విడుదల చేసిన కమిషన్ 8 నుంచి 12వ తేదీ వరకు కీ పై అభ్యంతరాలను స్వీకరించింది.

# అసెంబ్లీ అడ్డాగా కాంగ్రెస్ అరాచకాలు....!



పరిపాలన చేతకాక శాసనసభలో బీఆర్ఎస్ గొంతునొక్కాలని చూస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల పక్షాన తప్పకుండా మూడుచెరువుల నీళ్లు తాగిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలతో ఆగంచేసి, 420 హామీలతో మభ్యపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా దిశగా నడిపిస్తున్న కాంగ్రెస్ సర్కారు పాపం పండిందన్నారు. బీఆర్ఎస్ నేడు పూరించిన జంగ్ సైరన్ ఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో ఈ మోసకారి ప్రభుత్వం మెడలు వంచేదాకా ఉద్యమపంథాను కొనసాగిద్దామన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అలాగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఆర్ఎస్ నేతలకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునేందుకు ఇలాగే సంఘటితశక్తిగా ముందుకు సాగుదామని కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీకి కాంగ్రెస్ కి మధ్య చీకటి ఒప్పందం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి రహస్య సమావేశం అయ్యారని మండిపడిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేంటని మండిపడ్డారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ ఆరోపించారు. ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయట పెట్టాలన్నారు. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం అన్నారు.

# గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం రాదు!




న్యూఢిల్లీ: గ్రీన్‌కార్డు ఉన్నంత మాత్రాన అమెరికా లో నిరంతరం ఉండలేరని, ఆ హక్కు గ్రీన్‌కార్డు హోల్డర్లకు ఉండబోదని, అమెరికా ప్రభుత్వం తలచుకుంటే వారిని వారి దేశాలకు డిపోర్ట్ చేయొచ్చ ని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి.వాన్స్ అన్నారు. అ మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రంప్ గోల్డ్ కా ర్డ్'ద్వారా విదేశీయులు అమెరికాపౌరసత్వం పొం దొచ్చని, అయితే అందుకు ఐదు మిలియన్ డాలర్లను అమెరికాలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంద న్న నేపథ్యంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు నిర్వహించినందుకుగాను కొలంబియా యూనివర్శిటీ విద్యార్థిని డిపోర్ట్ చేసే విషయం గురించి చెబుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ కార్డు అనేది ప్రవాస చట్టాన్ని ఉల్లంఘించే చర్యలు చేపట్టనంత వరకు అమెరికాలో ఉండి, పనిచేసుకునే శాశ్వత నివాస హక్కును ఇస్తుంది. అమెరికాలో అత్యధిక గ్రీన్ కా ర్డులు కలిగిన వారిలో రెండో స్థానం భారతీయుల దే. 'అమెరికా అధ్యక్షుడు లేక విదేశాంగ కార్యదర్శి ఏ ప్రవాసి అయినా తమ దేశంలో ఉ ఒడకూడదనుకుంటే అలాంటి వారికి చట్టబద్ధంగా నివసించే హక్కు ఉండదు' అని వాన్స్ వివరించారు.

# హోలీ...రంగులకేళీ



**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా హోలీ సంబురాలు అంబరాన్ని తాకాయి. చిన్నా పెద్దా రంగులు చల్లుకుంటూ సందడి చే శారు. పలు చోట్ల కామదహన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో యువకులు కేరితలు కొడుతూ హో లీ వేడుకలను చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు.చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ బయటికి వచ్చి హోలీ సెలెబ్రేషన్స్ లో పాల్గొనడంతో నిత్యం ట్రాఫిక్ తో నిండిపోయే హైదరాబాద్ రోడ్లు శుక్రవారం హోలీ రంగులతో కలర్ ఫుల్ గా మారాయి.

# ఉగాది తర్వాత మొదటి విడతగా 5వేల మందికి ఇళ్ల పట్టాలు....!



**మంగళగిరి టౌన్ :** మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను, నూతన సముదాయాలను మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. శ్రీ భగవాన్ మహవీర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జైన్ సోదరులు యర్రబాలెం గ్రామంలో గత 25 ఏళ్లుగా గోశాల నిర్వహిస్తున్నారు. రెండు ఆవులతో మొదలైన గోశాల 450 ఆవులకు చేరింది. వారికి అండగా నిలబడేందుకు, వారిని ప్రోత్సహించేందుకు, వారు చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసేందుకు నేను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఇక్కడకు రావడం జరిగింది. జైన్ సోదరులు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మంగళగిరిలో ఆవులన్నీ రోడ్లపై తిరిగే పరిస్థితి. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# మన అభివృద్ధిలో హిందీ కూడా భాగమే...

## ఆ భాష వద్దని చెప్పడం భావ్యం కాదు

## - పవన్




పిఠాపురం %-% హిందీ భాషను వద్దని కొందరు చెప్పడం కరెక్ట్ కాదన్నారుఅధినేత పవన్ కళ్యాణ్. ఎందుకంటే అఖండ భారత దేశంలో హిందీ మాట్లాడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని.. అది అవసరం అన్నారు. మన సినిమాలను ఉత్తర ప్రదేశ్, బీహార్ లాంటి రాష్ట్రాల్లో విడుదల చేస్తూ అక్కడి డబ్బులు తీసుకుంటున్నప్పుడు.. హిందీ వద్దంటే కుదరదు అంటూ తేల్చి చెప్పారు. మన అభివృద్ధిలో హిందీ కూడా భాగమే అంటూ తెలిపారు. పిఠాపురం చిత్రాడలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, భారతదేశానికి బహుభాషే మంచిది హిందీలో మాట్లాడుతూ.. హోలీ శుభాకాంక్షలు తెలిపారు. తనను ఆదరించిన తమిళనాడు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారతదేశానికి బహుభాషే మంచిదని పవన్ అన్నారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే విధానం ఉ ఒడాలని ఆయన స్పష్టం చేశారు. దేశ ఐక్యత కోసం బహుభాష అవసరమన్నారు ఇక సనాతన ధర్మం, సెక్యులరిజం గురించి కూడా మాట్లాడారు.

తెలంగాణ షాన్

## సంపాదకీయం

# సుంకాలపై రణమా... శరణమా?

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన నాటినుండీ దూకుడుగా వ్యవహరిస్తూ వాణిజ్య భాగస్వామ్య దేశాలు దిగుమతి సుంకాలు భారీగా తగ్గించకపోతే అమెరికా కూడా దీటుగా ప్రతీకార సుంకాలు విధిస్తుందని బెదిరించడం అనేక దేశాలకు కలవరం కలిగిస్తోంది. అమెరికాను మళ్ళీ గొప్పదేశంగా, ప్రబల ఆర్థికశక్తిగా రూపొందిస్తామని ట్రంప్ చెప్పడం శ్వేత జాతీయులకు, ఎలాన్‌మస్క్ వంటి ఆయన మద్దతుదారులకు శ్రవణ పేయంగా ఉన్నా సుంకాలపోరు వాణిజ్య యుద్ధాలకు దారి తీస్తుందేమోనని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే ట్రిలియన్ డాలర్ల ద్రవ్యలోటులో ఉన్న అమెరికా పారిశ్రామిక రంగం కూడా సమస్యలతో సతమతమవుతున్నది. అమెరికాలో ఆదాయపు పన్ను శాఖను అంతర్గత రెవెన్యూ శాఖగా వ్యవహరిస్తారు. ఇప్పుడు విదేశీ రెవెన్యూ శాఖను ఏర్పరచి విదేశీ కంపెనీలు, వాణిజ్య సంస్థలనుండి సుంకాల పెంపుద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించి అమెరికా ఆర్థిక శక్తిని పెంచుతామని ట్రంప్ అంటున్నారు. ఎగుమతులు చేస్తున్న అన్ని దేశాలకు అమెరికా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్‌గా వుంది. అయితే ఇలా ఎగుమతులు చేస్తున్న దేశాలు అమెరికా నుండి వచ్చే వస్తువులపై భారీగా దిగుమతి సుంకాలు విధిస్తూ ఆదాయం పొందుతూ, లాభపడుతూ సొంత పరిశ్రమలను కాపాడుకుంటూ అమెరికాకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని, అమెరికా ఎగుమతిదార్ల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నాయని ట్రంప్ ధ్వజమెత్తుతున్నారు. వివిధ దేశాల నుండి వచ్చే వివిధ రకాల వస్తువులపై వేర్వేరు సుంకాలు విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధమే అయినా ట్రంప్ ఖాతరు చేయడం లేదు. దిగుమతి సుంకాలు పెంచడం వల్ల వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం పెరిగినా ట్రంప్ పట్టించుకోవడం లేదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సంపన్న దేశాల ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాలు విధించడం ద్వారా తమ సొంత పరిశ్రమలను రక్షించుకునే వెసులుబాటు ఉండేది. ఆదిలో ధనికదేశాలు వీటిని అంతగా పట్టించుకోలేదు. వర్ధమాన దేశాలలో విద్యుత్ చార్జీలు అధికంగా ఉండటం, మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి రావడం, రుణసౌకర్యాలలేమి, వడ్డీరేట్లు అధికంగా ఉండటం, కార్మికుల ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల వస్తూత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండి సంపన్న దేశాలతో పోటీపడలేవు. అందుకే గతంలో గాట్, ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చల్లో బడుగు దేశాలకు అధిక దిగుమతి సుంకాలు విధించుకునే వెసులుబాటు కల్పించాయి. యాంత్రీకరణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల సంపన్న దేశాల వస్తూత్పత్తి వ్యయం తక్కువ గనుక ధనిక దేశాలతో పేదదేశాలు పోటీపడలేకున్నాయి. వ్యవసాయేతర వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా తగ్గించాలని, లేదంటే ఆయా దేశాలపై దీటుగా సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌కే మిగులు ఉన్నందున మన దేశం అమెరికాకు అవసరమైన మరిన్ని వస్తువులను ఎగుమతి చేయడం ద్వారా ఆ లోటును భర్తీ చేయవలసి వుంది. ఎగుమతులు పెరగాలంటే అమెరికా సుంకాలు సముచితంగా ఉండాలి. భారత్ దిగుమతి సుంకాలు ఎక్కువగా విధిస్తున్నందున దానికి దీటుగా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో ఉభయతారకమైన రీతిలో సంస్కరణలు చేపట్టి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. 2015 నుండి నాలుగైదు శాతం, వ్యవసాయేతర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు 15% పెరిగాయి. అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వాణిజ్యం పెరిగింది. ఏప్రిల్, డిసెంబర్‌లో 45 బిలియన్ల వాణిజ్యం జరిగింది. భారత్‌కు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులుంది. సమాచార సాంకేతిక విజ్ఞానం, ఐటి సేవల ఎగుమతులు పెరిగాయి. భారత్ 17 శాతం దిగుమతి సుంకాలు విధిస్తుండగా, అమెరికా విధిస్తున్నది 3.3 శాతం. 60 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో అమెరికా తదితర దేశాలకు 30 బిలియన్ స్మార్ట్ ఫోన్‌లే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. అమెరికా గనుక భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచితే మందులు, ఔషధాలు, ఎలక్ట్రానిక్, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల ధరలు పెరిగి పోటీకి నిలవలేకపోవడం, దేశీయంగా ఉత్పత్తి తగ్గించవలసి రావడం, లే ఆఫ్‌లు, పాక్షిక నిరుద్యోగానికి దారితీయవచ్చు. సానబట్టిన వజ్రాలు, శుద్ధిచేసిన చమురు ఉత్పత్తులు, వాటిలో వాడేందుకు దిగుమతులు ఎక్కువ గనుక పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. అమెరికా నుండి మరింత ముడిచమురు కొనుగోలుపై చర్చలు జరుగుతున్నాయి. ఖరీదైన హార్లీ దేవిడ్సన్ మోటార్ సైకిళ్ళు, బోర్బన్ విస్కీ దిగుమతులపై ప్రధాని మోడీ పర్యటనకు ముందే మన దేశం సుంకాలు తగ్గించి అమెరికాను ప్రసన్నం చేసుకుంది. అమెరికాకు భారత్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఎక్కువ గనుక వాటిపై దిగుమతి సుంకాలు పెంచితే భారత్‌కు నష్టం.

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి గారిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ లో ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు








**కుత్బుల్లాపూర్ మార్చి 14 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమినీ నాగరాజ్ గౌడ్** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "దిష్టిబొమ్మ దగ్ధం" కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సుద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్,




జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తన చేతకానీ తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి : బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ మార్చ్ 14 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజ్ గౌడ్** ఇటీవల నగరంలోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్ల పాటు శాంతియుత ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు ప్రజలతో ఎన్నుకోబడి బంగారు రాష్ట్ర సాధనకై కృషి చేసిన గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై వారి చావు కోరుతూ అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్ర ప్రజలు, కెసిఆర్ అభిమానుల ఆత్మాభిమానాన్ని కించపరిచేలా రెచ్చగొడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు సంయమనాన్ని కోల్పోవద్దని కాలమే వారికి సరైన బుద్ధి చెబుతుందని, కెసిఆర్ మరియు తెలంగాణ సమాజంతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారని వారు తెలిపారు. తమ స్వార్థ చిల్లర రాజకీయాల కోసం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి చేసిన వ్యాఖ్యలు తమ స్వార్థం కోసం ఎదుటి ఎదుటివారి నాశనాన్ని కోరుకునే నైజాన్ని, ముఖ్యమంత్రి మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఎదుటివారి వినాశనాన్ని కోరుకోవడం సిగ్గుచేటని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను, కెసిఆర్ అభిమానులను, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలను తీవ్ర మన వేదనకు గురిచేసాయని, తమ స్వార్థ రాజకీయాల కోసం చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఉద్యమకారుల ఫోరం ఘనంగా హెూలీ సంబరాలు



**కాప్రా మార్చి 14 తెలంగాణ షాన్ ప్రతినిధి జి. ఆంజనేయులు** హెూలీ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం వద్ద హెూలీ సంబరాలు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం మరియు పునర్నిర్మానం విషయంపై తెలంగాణ ప్రజా ప్రభుత్వం స్పందిస్తూ ఉదమకారులకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది నేటి హెూలీ సంబరాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ స్వామి, సుదర్శన్ యాదవ్, గగన్ కుమార్, జానకి రెడ్డి, మల్లారి అనిల్, దయానంద్, ఆర్కే భూపాల్, జగన్ యాదవ్, రాంబాబు, భాస్కర్, నరసింహాచారి, శ్రీధర్ పాల్గొన్నారు.

# 16న మహిళా దినోత్సవ వేడుకలు

### - (జర్నలిజం-మహిళలు-సవాళ్ళు అంశంపై సెమినార్ సీనియర్ మహిళా జర్నలిస్టులకు సన్మానం )

**కాప్రా మార్చ్ 14 తెలంగాణ షాన్ ప్రతినిధి జి .ఆంజనేయులు** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్),హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సంయుక్తాధ్వర్యంలో ఈనెల 16వ తేదీ ఆదివారం చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుగుతాయని ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు బి.అరుణ్ కుమార్, బి.జగదీశ్వర్ లు తెలిపారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఓయూ జర్నలిజం శాఖ రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మజా షా,ఎన్డీ టీవీ తెలుగు రాష్ట్రాల ఇన్చార్జ్ ఉమా సుధీర్, విశిష్ట అతిథులుగా సీనియర్ జర్నలిస్టు ప్రియా చౌదరి, స్వతంత్ర జర్నలిస్టు తులసీచందు, టీ న్యూస్ సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే సలీమా తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో భాగంగా "జర్నలిజం-మహిళలు-సవాళ్ళు"అన్న అంశంపై సెమినార్ ఉంటుందన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. రాధిక అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. నాగవాణి, పి. విజయ, మణిమాల, రోజారాణి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని, ఈ




సందర్భంగా వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పనిచేస్తున్న సీనియర్ మహిళా జర్నలిస్టులకు ఆత్మీయ సత్కారం ఉంటుందని తెలిపారు.

## బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గోగికర్ కరణ్ పుట్టినరోజు వేడుకలు



కుత్బుల్లాపూర్ మార్చ్ 14 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం130 డివిజన్ సుభాష్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగికర్ కరణ్ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. అనంతరం హన్మాంతన్న శాల్వాతో



సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువ రెడ్డి, సత్తి రెడ్డి, నాగి రెడ్డి, భాస్కర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, యూసిఫ్, నాగేంద్ర,హరి, శ్యామ్, వెంకట్ పాల్గొన్నారు.

## బోడుప్పల్ నగరపాలక సంస్థ బాలాజీహిల్స్ ఫేస్-3లో ఘనంగా హెూలీ వేడుకలు పాల్గొన్న భూక్య సుమన్ దంపతులు



**మేడిపల్లి, మార్చి 14:** బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలోని బాలాజీహిల్స్ ఫేస్-3 కాలనీ చిల్డ్రన్స్ పార్క్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ పండుగను పురస్కరించుకొని హెూలీ వేడుకలను సహజ రంగులతో ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సంబరాల్లో భూక్య సుమన్ దంపతులు పాల్గొని అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంతో కేరింతలేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

అక్రమంగా దేశంలోకి చొరబడడం.. వారి ప్రాబల్యం పెరిగిన వెంటనే స్థానికులపై దాడులకు తెగబడడం అక్రమ వలసదారులకు సర్వసాధారణం అయిపోయింది. ముఖ్యంగా.. మయన్మార్, బంగ్లాదేశ్ నుంచి దేశంలోని అక్రమంగా చొచ్చుకు వస్తున్న అక్రమ వలసలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానికంగా రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తున్న ఆయా వర్గాలు.. అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయి. కొన్ని సరిహద్దు రాష్ట్రంలోని పాలకులు వారి ప్రవేశాల్ని అనుమతిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా? ఇప్పటి వరకు సమర్థనీయమైన చర్యలు మాత్రం చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలోనే.. కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. వారిని తిరిగి ఆయా దేశాలకు తరలించేందుకు కసరత్తులు చేస్తోంది.దేశంలో అక్రమ వలసలపై చర్యలను ముమ్మరం చేస్తూ కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యల్ని వేగవంతం చేశాయి. వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు సహా ఇతర చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే అంశంపై గత నెలలో స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నకిలీ పత్రాల ద్వారా బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారులకు సాయపడుతున్న నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి ప్రవేశాన్ని కష్టతరం చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించారు. వారిని అరెస్టులు చేస్తూ.. నిర్భందంలోకి తీసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో దిల్లీ పోలీసులు నిర్వహించిన సోదాల్లో.. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఎనిమిది మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు? వీరంతా 2012 నుంచి దేశంలో దర్జాగా నివసిస్తున్నట్లు గుర్తించారు. దిల్లీ పోలీసులు సౌత్ వెస్ట్ డిస్ట్రిక్ట్ లో వెరిఫికేషన్ డ్రైవ్ నిర్వహించగా.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్న మరో ఐదుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 11న చొరబాటుదారుల కోసం మరోమారు సోదాలు నిర్వహించగా.. మరికొంత మంది బంగ్లాదేశ్ ముస్లీంలు బయటపడ్డారు. వీరంతా.. నకిలీ పత్రాలను సృష్టించి దేశంలో అక్రమంగా ప్రవేశించినట్లుగా గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా దిల్లీలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించాలని పోలీసులను ఆదేశించిన తర్వాత పోలీసులు దేశ రాజధాని అంతటా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధానిలో నివసిస్తున్న అనేక మంది అక్రమ వలసదారులు ఈ ప్రాంతంలో తీవ్రమైన నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నట్లు ఈ సోదాల్లో వెల్లడైంది.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.ఇలా.. ఒకటి రెండు చోట్ల కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలు భారీ ఎత్తున నివసిస్తున్నట్లు నిఘా వర్గాలు, భద్రతా దళాలు అంచనాకు వచ్చాయి. వీరంతా.. వివిధ నేరాల్లో పాల్గొంటూ.. దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కేంద్రం అనుమానిస్తోంది. ఈ కారణంగా.. అమెరికా ప్రభుత్వం నిర్వహించినట్లుగా దేశ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు నిర్వహించి, అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తరిమేయాలని చూస్తున్నారు. ఇందుకోసం.. అక్రమ వలసదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం, వారిని ప్రత్యేక నిర్భంద కేంద్రాలకు తరలించాలని చూస్తోంది. మరోవైపు.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం ద్వారా, అక్రమ ప్రవేశాలను నిరోధించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం.. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మించడం, వలసదారులు బోర్డర్ దాటకుండా నిరోధించేందుకు చర్యలు చేపడుతోంది.దేశంలోని అక్రమ వలసలను నియంత్రించేందుకు, విదేశీయుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టంతో ముందుకు వచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు–2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లులో అక్రమ వలసల్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. ఈ బిల్లును మార్చి 11, 2025న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో.. అక్రమ వలసల నిరోధానికి.. కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా.. పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించే విదేశీయులకు రూ.5 లక్షల వరకు జరిమానా, ఐదేళ్ల జైలుశిక్ష విధించేందుకు న్యాయస్థానాలకు అవకాశం కల్పించారు. అలాగే.. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి ప్రవేశించే వారికి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించేలా.. చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దాంతో పాటే.. విదేశీయుల రాకపోకలు, నివాసం, పర్యటనలను పర్యవేక్షించేందుకు కేంద్రానికి పూర్తి అధికారం ఉంటుందని ఈ బిల్లు ద్వారా కేంద్రం స్పష్టం చేసింది.

# ఇంకా కోలుకోని శ్రీ తేజ

**హైదరాబాద్ :** ఒక్కోసారి రికార్డ్ బ్రేకింగ్ హిట్ వచ్చినా కూడా ఎంజాయ్ చేసే అదృష్టం కూడా ఉండాలి..! ఈ విషయంలో అల్లు అర్జున్ మోస్ట్ అన్ లక్కీ. మొన్నొచ్చిన పుష్ప 2 సినిమా దేశమంతా దున్నేసినా.. 1800 కోట్లు వసూలు చేసినా.. మనస్ఫూర్తిగా ఈ సినిమా సక్సెస్ ఎంజాయ్ చేయలేకపోయాడు అల్లు వారబ్బాయి. దీనికి కారణం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంధ్య థియేటర్ దగ్గర డిసెంబర్ 4 రాత్రి పుష్ప 2 సినిమా ప్రీమియర్స్ సందర్భంగా జరిగిన ఓ సంఘటన మొత్తం సినిమా యూనిట్‌కు షాపంగా మారింది. ఒక్క ఇన్సిడెంట్‌తో వాళ్ల సినిమా సక్సెస్ అంతా గాల్లో కొట్టుకుపోయింది. అంత పెద్ద హిట్ అయినా ఎంజాయ్ చేయలేని పరిస్థితుల్లో పడిపోయారు బన్నీ అండ్ బ్యాచ్. ఆ దుర్ఘటనలో రేవతి అనే మహిళ చనిపోయింది.. ఆమె కొడుకు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పట్నుంచి ఆ కుర్రాడు హాస్పిటల్‌లోనే ఉన్నాడు. పుష్ప 2 ప్రీమియర్ తొక్కిసలాట జరిగి మూడు నెలలు దాటినా కూడా ఇంకా అలాగే ఉన్నాడు శ్రీతేజ్.ఈ కుర్రాడి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు అల్లు అర్జున్ ఆరా తీస్తున్నాడు కానీ ఏం చేస్తాం తేజ్ పరిస్థితి మాత్రం అలాగే ఉంది. ఇప్పటికీ కుర్రాడిలో ఉలుకు పలుకు లేదు. హాస్పిటల్ బెడ్డుపై అలాగే పడున్నాడు. ఆయన కోసం చేయని వైద్యం లేదు.. రాని వైద్యుడు లేడు.. అవసరం అయితే ఫారెన్ కూడా ఓకే అంటున్నారు బన్నీ టీం. కానీ లాభం లేకుండా పోతుంది. కుర్రాడు కళ్లు తెరిచి చూస్తున్నా ఎవర్నీ గుర్తు పట్టట్లేదు శ్రీతేజ్. ఆకలి లేదు.. పైకి లేచి కూర్చునే పరిస్థితి లేదు.. ఈ రోజుకు కూడా ఆహారాన్ని కేవలం పైపులతోనే అందిస్తున్నారు కానీ సొంతంగా తీసుకోలేకపోతున్నాడు ఈ అబ్బాయి. ఇప్పటికీ మూడు నెలలు అయింది.. ఇంకా ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేకపోతున్నారు వైద్యులు. అసలేమైంది అని ఆరా తీస్తే చాలా సమస్యలే బయటపడుతున్నాయి.



తొక్కిసలాట జరిగినప్పుడు బ్రెయిన్‌కు చాలా సేపు రక్త ప్రసరణ ఆగిపోవడంతోనే అసలు సమస్యలు వచ్చాయంటున్నారు డాక్టర్లు.ఆ షాక్‌తోనే శ్రీతేజ్ ఆరోగ్యం ఓ పట్టాన మెరుగుపడటం లేదని.. అప్పుడప్పుడూ కళ్లు తెరుస్తున్నా చలనం లేకుండానే ఉన్నాడంటున్నారు వైద్యులు. ఇది కోమా కాని కోమా అంటున్నారు వాళ్లు. ఆస్పత్రికి తరలించిన తర్వాత రక్త ప్రసరణ జరిగేలా చూసినా కూడా అప్పటికే మెదడుకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకే వెంటనే కోమాలోకి వెళ్లిపోయాడు ఆ కుర్రాడు. ఉన్నారు. ఆ తర్వాత బయటికి వచ్చినా కూడా లాభం లేదు. శ్రీతేజ్‌ను ఎలాగైనా మామూలు మనిషిని చేయాలని తపిస్తున్నారు బన్నీ టీం. అవసరమైతే విదేశీ వైద్య నిపుణుల సాయం తీసుకోవాలంటున్నారు. కావాలంటే ఫారెన్ కూడా వెళ్లండి.. మేం కూడా తోడుగా వస్తామంటున్నాడు అల్లు అర్జున్. పైగా బన్నీ వాస్ కూడా ఎప్పటికప్పుడు హాస్పిటల్‌కు వచ్చి కుర్రాడి గురించి ఆరా తీస్తున్నాడు. ప్రస్తుతానికైతే శ్రీతేజ్ ఇంకా అచేతనంగానే ఉన్నాడు.. త్వరలోనే ఆ అబ్బాయి కోలుకోవాలని మనం కూడా కోరుకుందాం..

# రాజకీయాల్లో హుందాతనం మిస్సవుతోందా



**హైదరాబాద్ :** రాజకీయాల్లోహుందాతనం పాటించాలి. సభా మర్యాదలను గౌరవించాలి. సభా సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. అయితే ఏపీలో ఆ పరిస్థితి లేదు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. దీంతో తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ సభకు రానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. కనీసం ఆయన స్పీకర్ ఎంపిక సమయంలో కూడా సభకు హాజరు కాలేదు. స్పీకర్ ఎంపికలో ప్రతిపక్ష నేతదే కీలక పాత్ర. ఒకవైపు ప్రభుత్వ అధినేత, రెండో వైపు ప్రతిపక్ష నేత కలిపి స్పీకర్ ను గౌరవప్రదమైన కుర్చీలో కూర్చోబెట్టాల్సి ఉంటుంది. ఈ సాంప్రదాయానికి డుమ్మా కొట్టారు జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత శాసనసభకు హాజరయ్యారు జగన్మోహన్ రెడ్డి. పులివెందుల శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. కొద్దిసేపటికి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అటు తరువాత ఆయన సభకు హాజరు కాలేదు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడం వల్లే తాను సభకు హాజరు కాలేదని తేల్చి చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే వరుసగా 60 రోజులపాటు సభకు హాజరు కాకుంటే అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేశారు. పది నిమిషాలు సభలో కూర్చున్నారు. అటు తరువాత సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. కనీసం గవర్నర్ ప్రసంగాన్ని కూడా వినలేదు.అయితే తెలంగాణ శాసనసభకుహాజరయ్యారు బిఆర్ఎస్ పక్ష నేత కెసిఆర్. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. సుమారు ఏడాదిన్నర తరువాత కెసిఆర్ సభకు హాజరయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వచ్చారు. గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిస్థాయిలో విన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డు చెప్పినా.. కెసిఆర్ మాత్రం అసాంతం విన్నారు. అనంతరం స్పీకర్ సభను వాయిదా వేయడంతో తమ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి బయటికి వెళ్లిపోయారు. సీన్ కట్ చేస్తే కెసిఆర్, జగన్ మధ్య అదే తేడా అంటూ ఎక్కువ మంది వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ది వ్యూహాత్మక తప్పిదమని ఎక్కువమంది కామెంట్స్ చేస్తున్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో శాసనసభను ఆయన వినియోగించుకోలేకపోతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎంతవరకు విపక్ష నేత కోసం పరితపిస్తున్నారని.. కానీ తాను ఒక విపక్ష ఎమ్మెల్యేను అన్న విషయాన్ని మరిచిపోతున్నారని ఎక్కువమంది గుర్తు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి తీరును తప్పుపడుతున్నారు. ఈ విషయంలో తన రాజకీయ మిత్రుడు కేసిఆర్ నుంచి గ్రహించాలని కూడా సూచిస్తున్నారు.

# రేవంత్ పార్టీ మారతారా



**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయ పరిణామాలు ఆసక్తిని రేపుతున్నాయి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి వేదికగా పెద్ద ఎత్తున రాజకీయ చర్చలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా షాక్ ఇచ్చే అవకాశం ఉంది అనే వార్తలు ఎప్పటి నుంచో వస్తున్నాయి. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటుగా కేంద్ర మంత్రులతో రేవంత్ రెడ్డి ఎక్కువగా సహవాసం చేస్తూ ఉంటారు. ఆయన ఎప్పుడు ఢిల్లీ వెళ్ళినా సరే కేంద్ర మంత్రులను కలవకుండా వచ్చిన పరిస్థితి లేదు. ఏఐసిసి పెద్దలకంటే బీజేపీ నేతలకే రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారు అనే ప్రచారం కూడా జరిగింది.ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి కలిసి సందర్భంగా బయటికి వచ్చిన ఫోటోలు, కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసాయి. గత పదేళ్ళలో ఏ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గాని ఇతర ప్రతిపక్షాల ముఖ్యమంత్రులు గాని.. ఈ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో నవ్వుతూ మాట్లాడిన సందర్భాలు చాలా తక్కువ. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు అపాయింట్మెంట్ ఇచ్చే వారు కాదు. దీనిపై చంద్రబాబు నాయుడు బహిరంగంగా ఎన్నోసార్లు విమర్శలు చేసిన పరిస్థితి కూడా ఉంది.అలాంటిది రేవంత్ రెడ్డి పదేపదే వెళ్లి కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని కలవడాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా సీరియస్ గానే తీసుకుంటున్నారు. ఇక రాష్ట్రంలో కూడా రేవంత్ రెడ్డికి పరిస్థితులు అనుకూలంగా కనపడలేదు. కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు ప్రభుత్వ పనితీరుపై బహిరంగంగానే వ్యాఖ్యలు చేయడం.. ఈ మధ్యకాలంలో సంచలనం అవుతుంది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి బిజెపి నేతలతో స్నేహం చేయడం సంచలనంగా మారింది.త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పే అవకాశాలు ఉండవచ్చు అనే ప్రచారం కూడా గట్టిగానే జరుగుతుంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా రేవంత్ రెడ్డిని కాస్త దూరం పెడుతుంది అనే వార్తలు వచ్చాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం సంచలనమైంది. అయితే ప్రస్తుత పరిస్థితులను రేవంత్ రెడ్డికి అసలు సీరియస్ గా తీసుకుని విసిగిపోయినట్లు సమాచారం. సీనియర్ నేతలు ఎన్నికల ముందు కాస్త సహకరించినా.. ఎన్నికల తర్వాత మంత్రి పదవులు తీసుకుని కూడా, తనకు సహకరించడం లేదు అనే కోపంలో రేవంత్ రెడ్డి ఉన్నారుఅందుకే ఆయన కాంగ్రెస్ పార్టీ కంటే బిజెపితోనే ఎక్కువగా స్నేహం చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. బిజెపి నేతలతో కూడా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మంచి పరిచయాలు ఉన్నాయి. దీనితో ఆయన కచ్చితంగా కమలం పార్టీలో జాయిన్ అయ్యే అవకాశాలు ఉండవచ్చు అనే వార్తలు వస్తున్నాయి. ప్రచారానికి ఫుల్ స్టాప్ మరో వైపు తెలంగాణలో సీఎం మార్పు లేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ హైకమాండ్‌తో ఏదైనా సాధించుకునే సత్తా తనకు ఉందన్నారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ ప్రచారంలో వాస్తవం లేదని సీఎం రేవంత్ కొట్టిపారేశారు. ప్రభుత్వం, పార్టీపై తనకు పూర్తి పట్టు ఉందని చెప్పుకొచ్చారు.గాంధీ ఫ్యామిలీకి రేవంత్ రెడ్డి మధ్య చాలా గ్యాప్ పెరిగిందంటూ ప్రతిపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గాంధీ ఫ్యామిలీతో దూరం పెరగడం వల్లే ఆయనకు అధిష్టానం కనీసం అపాయిట్మెంట్ ఇవ్వడం లేదని వార్తలు వచ్చాయి.సీఎం రేవంత్ ఈ వార్తలను తీవ్రంగా ఖండించారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. అధిష్టానాన్ని కలిసినట్టుగా ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. నేను ఎవరో తెలియకుండానే పార్టీ పీసీసీ చీఫ్, సీఎంను చేశారా? అంటూ సూటిగా సీఎం రేవంత్ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ నేతలు అడ్డం పడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీకి ఉందని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కావాలని సీఎం రేవంత్ కోరారు.

# కెమెరా ముందు పులి... జైల్లో పిల్లి!

**కడప :** మీరు మారిపోయారు సార్'... ఒక సినిమాలో ఆయన డైలాగ్ ఎంత పాపులర్ అంటే? క్యారెక్టర్ మార్చుకున్న ప్రతి ఒక్కరి గురించి చెప్పే సమయంలో ఆ డైలాగ్ వాడుతున్నారు. బహుశా ఆయన కూడా ఊహించి ఉండరేమో... తన గురించి ఈ డైలాగు వాడే రోజు ఒకటి వస్తుందని! రెండు వారాల జైలు జీవితంలో ఆయనను చూసిన పోలీసులు, కోర్టులో ఆయన ప్రవర్తన గమనించిన జనాలు 'మీరు మారిపోయారు సార్' అంటున్నారు. 'వీధిలో పులి ఇంట్లో పిల్లి' అనే సామెత వినే ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో కెమెరా ముందు ఆయన విశ్వరూపం చూసిన జనాలు, ఇప్పుడు జైలులో ఆయన ప్రవర్తన తెలిసిన మనుషులు చెప్పే మాట ఒక్కటే... 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని. ప్రతి దానికి ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దు మీరి ఆయన మాట్లాడిన సందర్భాలు తెలుగు ప్రజలకు ఇంకా గుర్తు. కెమెరా కనిపిస్తే చాలు... ఎవరి గురించి మాట్లాడుతున్నాం? ఏం మాట్లాడుతున్నాం? అనేది మరచి మహిళల గురించి తప్పుగా మాట్లాడిన రోజులు ఉన్నాయి.ఇప్పుడు ఆయన మెడకు మాటలు (తప్పులు) చాలా అంటే చాలా బలంగా చుట్టుకున్నాయి. మర్రిచెట్టు ఊడల్లా పెనవేసుకుపోయాయి. పీకేద్దాం అని ప్రయత్నించినా కుదరడం లేదు. కేసులు బలంగా ఉండటంతో జైలులో రెండు వారాలు గడపాల్సి వచ్చింది. దాంతో మనిషి బాగా కృంగిపోయాడని సమాచారం. కోర్టులో వెక్కి వెక్కి ఏడ్చినట్టు వార్తలు వచ్చాయి. కోర్టులో కంటే ముందు జైలులో ఏడ్చిన సందర్భాల్లో ఉన్నాయట. దాంతో 'కెమెరా ముందు పులి జైల్లో పిల్లి' అని ఆయన గురించి 'ఆఫ్ ది రికార్డ్' గుసగుసలు వినబడుతున్నాయి.రచయితగా ఆయనకు వందల సినిమాలు రాసిన అనుభవం ఉంది. నటుడిగానూ చాలా సినిమాలు చేశారు. ఐదు పదుల జీవితాన్ని చూశారు. అదంతా ఏమైందో ఏమో... అధికారం ఎవరి శాశ్వతం కాదని గుర్తించలేకపోయారో ఏమో?ఒక పార్టీకి, ఒక నాయకుడికి మద్దతు పలకడం తప్పు కాదు. అది వ్యక్తిగతం. రాజకీయాలలో పార్టీలు మారడం, తమ తమ అభిమాన నాయకులను మార్చడం సహజం. హీరోలు విలన్లు ఎవరూ లేరు ఈ నాటకంలో అని చెప్పినట్టు పరిస్థితులకు తగ్గట్టు చాలా మంది మారుతూ ఉంటారు. ఏ గట్టున ఉన్నా సరే నోరు అదుపులో పెట్టుకోవడం ముఖ్యం కదా!'వడ్డించే వాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా పర్వాలేదు' అనేది ఒక సామెత. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడినా చెల్లుతుంది. ఒక్కసారి అధికారం కోల్పోయిన తర్వాత చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సి వస్తుందని లాజిక్ మర్చిపోతే ఎలా!? అందుకు చక్కటి ఉదాహరణ తాజా అరెస్ట్ అనేది రాజకీయ వర్గాలలో సైతం చర్చకు వస్తోంది.జైలు జీవితం సినిమాలలో చూపించినట్లు ఉండదని ఆయనకు బాగా అర్థం అయ్యిందట. కానిస్టేబుల్ క్యారెక్టర్ చేయడం వేరు, జైలులో ఉన్నప్పుడు కానిస్టేబుల్స్ మన పట్ల ప్రవర్తించే విధానం వేరని తెలిసి వచ్చిందట. దాంతో వెక్కి వెక్కి ఏడ్చినట్లు, గుక్క పెట్టినట్లు తెలుస్తోంది. రెండు వారాల జైలు జీవితం ఆయనలో జ్ఞానోదయం కలిగించిందో లేదో గానీ... మెంటల్ కృష్ణ మెంటల్లీ వెరీ వీక్ అంటున్నారు దగ్గర్నుంచి చూసిన జనాలు. కెమెరా ముందు మాట్లాడడం వేరు, మనల్ని ప్రశ్నించే వ్యక్తులు లేనప్పుడు ఇష్టం వచ్చినట్లు చెప్పడం వేరు... కేసులతో కోర్టుల చెట్టు తిరగడం వేరు, పోలీసులతో పాటు న్యాయమూర్తులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వేరు. లాజిక్స్, లా పాయింట్స్ బయటకు తీసి ప్రశ్నలు అడుగుతుంటే బిక్క మొహం వేసే బదులు... ఆయనను చూసి కెమెరా ముందు రెచ్చిపోయే జనాలు ముందు జాగ్రత్త పడడం మంచిదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో వ్యక్తం అవుతోంది. ఇంతకీ ఆయన నిజంగా మారిపోయారా? లేదంటే బెయిలు బయటకు రావడం కోసం తనలో ఉన్న నటుడిని బయటకు తీసి నిజమనేట్టు నమ్మించారా!? వెయిట్ అండ్ సీ.

# మార్చిలో మండుతున్న ఎండలు

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ఉష్ణోగ్రతలు క్రమంగా 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాయి.తెలంగాణలోని ఆదిలాబాద్‌లో గురువారం అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది. సాధారణం కన్నా ఏకంగా 4.4 డిగ్రీలు పెరిగి.. 40.3 డిగ్రీలుగా నమోదయింది. బుధవారం రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రత కూడా సాధారణం కన్నా 2 డిగ్రీలు పెరిగి 22.7 డిగ్రీలుగా నమోదయ్యాయి. నిజామాబాద్‌లో పగటిపూట సాధారణం కన్నా 3.2 డిగ్రీలు పెరిగి 40.1 డిగ్రీలు నమోదయింది.ఖమ్మంలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే అధికంగా 2.9 డిగ్రీలు అధికంగా పెరిగింది. మరో వైపు శుక్ర, శని, ఆదివారాల్లో రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్‌లోని రెంటచింతలలో 42.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. పల్నాడు జిల్లా రెంటచింతలలో ఉష్ణోగ్రతలు భగ్గుమంటున్నాయి. గురువారం రెంటచింతలలో గరిష్ఠ ఉష్ణోగ్రత 42.8 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 28.4 డిగ్రీలుగా నమోదు అయ్యాయి. ఏటా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతాల్లో ఒకటైన రెంట చింతలలో ఎండలకు ప్రజలు హడలిపోతున్నారు. గతంలో రెంటచింతలలో గరిష్ట ఉష్ణోగ్రత 49 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. ఈ ఏడాది ముందస్తు హెచ్చరికలతో జనం బెంబేలెత్తిపోతున్నారు.హిందూ మహా సముద్ర పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండటంతో వాతావరణంలో వేడిగాలులు పెరిగాయి.



ఉపరితల ఆవర్తనం దిశగా ఎడారి నుంచి పొడిగాలులు వాయువ్య, మధ్య, దక్షిణ భారతం మీదుగా వీస్తున్నాయి. దీంతో కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల వేడి వాతావరణం నెలకొంది. ప్రధానంగా ఉత్తర కోస్తాలోని అనేక ప్రాంతాల్లో గురువారం వడగాడ్పులు వీచాయి.ఈ ఏడాది వేసవి సీజన్లో తొలిసారిగా రాష్ట్రంలో పలుచోట్ల 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. నంద్యాలలో 40.2, అనంతపురం, నందిగామల్లో 40.1, జంగమహేశ్వరపురంలో 39.9. తునిలో 39.5 డిగ్రీలు నమోద య్యాయి. ఈనెల 16వ తేదీ వరకు కోస్తాలో అనేక ప్రాంతాల్లో వడగా డ్పులు వీస్తాయని, రాయలసీమలో వేడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

# కన్నప్ప వ్యూహాన్ని మారుస్తున్న విష్ణు....

## ఉర్దూ సినిమాలకి కూడా..



ఈ ఏడాది నుంచి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను ప్రదానం చేయబోతున్న విషయం తెలిసిందే. ఏటా ఉగాది రోజున ఈ పురస్కారాలను అందజేయనున్నారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డుల విధి విధానాలకు సంబంధించి బుధవారం దిల్ రాజు ప్రెస్ మీట్ నిర్వహించారు. పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. తెలుగుతో పాటు ఉర్దూ సినిమాలనూ పరిశీలిస్తామని, ఏప్రిల్‌లో అవార్డుల వేడుక ఉంటుందని చెప్పారు. గతంలో 'సింహా' అవార్డులకు దరఖాస్తు చేసుకున్నవారికి వారి డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని తెలిపారు.

ఫీచర్ ఫిల్మ్, జాతీయ సమైక్యతా చిత్రం, బాలల చిత్రం, పర్యావరణం, చారిత్రక సంపద తదితర విభాగాల్లో ఎంపిక చేసిన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రదానం చేయనున్నారు. వీటితో పాటు తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్‌ఫిల్మ్ విభాగాల్లో కూడా అవార్డులను అందించనున్నారు. పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. తెలుగుతో పాటు ఉర్దూ సినిమాలనూ పరిశీలిస్తామని, ఏప్రిల్‌లో అవార్డుల వేడుక ఉంటుందని చెప్పారు. గతంలో 'సింహా' అవార్డులకు దరఖాస్తు చేసుకున్నవారికి వారి డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని తెలిపారు.

## సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్...



రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కెన్ ప్రసాద్, మృణాల్ కీలక పాత్రల్లో నటించిన సినిమా 'ది సస్పెక్ట్'. టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా దర్శకుడు రాధాకృష్ణ రూపొందించారు.

ఈ సినిమా ఈ నెల 21న ఎస్ కె ఎమ్ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై, ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ప్రొడ్యూసర్ కిరణ్ నాకు ఎప్పటినుంచో స్నేహితులు. ఆయన ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడమే కాదు, మంచి క్యారెక్టర్‌లో నటించారు.

పెద్ద సినిమాలు జీరో కలెక్షన్స్ చేసినవి ఉన్నాయి. చిన్న చిత్రాలు అద్భుతంగా ఆదరణ పొందినవీ ఉన్నాయి. ఈ సినిమా చిన్న చిత్రాల్లో పెద్ద విజయం సాధించాలి' అని అన్నారు. 'సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ఈ సినిమాతో ఆ కల నెరవేరింది. నా స్నేహితుడు వీఎన్ ఆదిత్య ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. రాధాకృష్ణ చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి, ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. ఈ సినిమాకు అన్నీ తానై రూపొందించాడు.

యాక్టింగ్‌లో ట్రైనింగ్ తీసుకుని ఈ చిత్రంలో ఒక రోల్ చేశాను. ఈ మూవీలో అంతా కొత్తవాళ్లే.

చిన్న చిత్రాలు అద్భుతంగా ఆదరణ పొందినవీ ఉన్నాయి. ఈ సినిమా చిన్న చిత్రాల్లో పెద్ద విజయం సాధించాలి' అని అన్నారు. 'సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ఈ సినిమాతో ఆ కల నెరవేరింది. నా స్నేహితుడు వీఎన్ ఆదిత్య ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. రాధాకృష్ణ చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి, ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. వాళ్లంతా బాగా నటించారు.

ఈ సినిమా మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా' అని అన్నారు. డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ, 'సినిమా చేసేందుకు పడే కష్టం చిన్న చిత్రానికైనా పెద్ద చిత్రానికైనా ఒక్కటే. మేము ఈ సినిమాను అందరికీ నచ్చేలా, మంచి సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్‌గా రూపొందించాం.



కన్నప్ప విడుదలకు ఇంకో నలభై మూడు రోజులు ఉంది. మంచు విష్ణు చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ఆధ్యాత్మిక ప్యాన్ ఇండియా మూవీ నుంచి ఇప్పటి దాకా వచ్చిన రెండు పాటలు పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సి మనకు కొత్తే అయినప్పటికీ మ్యూజిక్ లవర్స్ కు వేగంగా కనెక్టయిపోయాడు. మిగిలినవి కూడా ఇంతకన్నా పెద్ద స్థాయిలో ఉంటాయని ఇన్ సైడ్ టాక్. అయితే కన్నప్ప గురించి ఒక ఆసక్తికరమైన టాక్ ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. థియేట్రికల్ బిజినెస్, ఓటిటి, శాటిలైట్ ఇంకా క్లోజ్ చేయలేదట. కారణం విష్ణు వీటి ద్వారా భారీ మొత్తాన్ని ఆశించడమే అంటున్నారు. తన వ్యక్తిగత ఇమేజ్ మీద కాకుండా కంటెంట్ మీద నమ్మకం, మల్టీస్టారర్ క్యాస్టింగ్, పోస్ట్ ప్రొడక్షన్ లో చూసుకున్న రషెస్ ఇవన్నీ విష్ణుకి బోలెడు నమ్మకం కలిగించాయట.

అందుకే తొందరపడి తక్కువ రేట్లకు అమ్మడం కన్నా ట్రైలర్ రిలీజయ్యాక వచ్చే హైప్ ని బట్టి బయ్యర్లు వాళ్లే అధిక ధరలు ఆఫర్ చేస్తారనే కాన్ఫిడెన్స్ ఆయనలో ఉందట. మొన్నటి దాకా ట్రోలింగ్ కు టార్గెట్ గా ఉన్న కన్నప్ప మీద క్రమంగా ఆ ముద్ర పక్కకెళ్లింది. క్రమంగా పాజిటివ్ బజ్ ఏర్పడుతోంది. టీజర్ లో ప్రభాస్ తో సహా క్యాస్టింగ్ మొత్తాన్ని రివీల్ చేయడం సోషల్ మీడియాలో హైప్ తీసుకొచ్చింది. ఇదంతా శుభ శకునాలే. కాకపోతే అసలైన సవాల్ ఇక ముందుంది. ఈ వేడిని ఇలాగే కొనసాగించేలా పబ్లిసిటీ ప్లాన్ చేసుకోవాలి.

## ఊపేస్తున్న పవన్ డ్యాన్సులు!

సోషల్ మీడియాలో ఎప్పుడు ఏది ట్రెండ్ అవుతుందో అర్థం కాదు. ప్రస్తుతం తెలుగు సోషల్ మీడియాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డ్యాన్సులు ట్రెండింగ్ టాపిక్‌గా మారిపోయింది. పవన్ కెరీర్ ఆరంభంలో మంచి డ్యాన్సర్ లాగే కనిపించేవాడు కానీ.. తర్వాత తర్వాత వాటి మీద పెద్దగా ఫోకస్ పెట్టలేదు. ఐతే చివరగా పవన్ వీర లెవెల్లో డ్యాన్సులు వేసిందంటే 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమాలోనే అని చెప్పాలి. ఆ చిత్రంలో ప్రి క్లైమాక్స్‌లో పవన్ డ్యాన్స్ మెడ్లీ ఉంటుంది. ఇంద్రలోని ఫేమస్ వీణ స్టెప్‌తో పాటు పవన్ రకరకాల డ్యాన్సులు వేస్తాడు. అది విలన్ గ్యాంగును ఏడిపించే క్రమంలో వెటకారంగా వేసే డ్యాన్సులు. సినిమా రిలీజైనపుడు అవేమంత పాపులర్ కాలేదు కానీ.. ఇప్పుడు అనూహ్యంగా సోషల్ మీడియాను ఈ స్టెప్స్ ఊపేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా తెలుగు సోషల్ మీడియాలో ఇదే ట్రెండింగ్ టాపిక్. దీనికి అడుగు పడింది 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' రీ రిలీజ్ సందర్భంగా. ఓ థియేటర్లో మహేష్ బాబు ఫ్యాన్స్ కొందరు సినిమా చూస్తూ.. మధ్యలో 'సర్దార్ గబ్బర్ సింగ్'లోని పవన్ స్టెప్పులను రీక్రియేట్ చేశారు. ఆ వీడియో వైరల్ అయిపోయింది. నిజానికి ఇది ట్రోలింగ్ లాగే భావించారు అందరూ. దీని మీద మహేష్, పవన్ ఫ్యాన్స్ మధ్య వాదోపవాదాలు కూడా జరిగాయి.

## మనసు దోచేసిన కిరణ్..!

ఇవ్వటంలో ఉండే ఆనందం అందరికి అర్థం కాదు. నలుగురికి సాయం చేసే ఛాన్సు దొరికితే కొందరు మాత్రమే ఆ దిశగా ఆలోచిస్తారు. ఇప్పుడు అలాంటి ఆలోచనను బయటపెట్టిన వర్ధమాన నటుడు కిరణ్ అబ్బవరం అందరి మనసు దోచేశారని చెప్పాలి. తనకు పేరు ప్రఖ్యాతుల్ని ఇచ్చిన ఇండస్ట్రీకి తన వంతుగా ఏమైనా చేయాలన్న తపనకు నిలువెత్తు రూపంగా నిలుస్తుంది తాజాగా ఆయన చెప్పిన మాట. 'క' మూవీతో సక్సెస్ కొట్టేసిన కిరణ్ అబ్బరం తాజా మూవీ 'దిల్ రూబా'. ఈ శుక్రవారం విడుదలయ్యే ఈ మూవీని ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్ తాజాగా జరిగింది.

ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు ఆయన మీద అందరి చూపు పడేలా చేసిందని చెప్పాలి. సినిమాలలో ఛాన్సు రావటం చాలా కష్టమని..ఇండస్ట్రీకి వెళ్తానంటే ఇంట్లో వాళ్లు కూడా ఒప్పుకోరని చెప్పారు. సినిమాల మీద ఎవరికి నమ్మకం ఉండదని.. ఇండస్ట్రీకి వచ్చి స్థిరపడాలని వచ్చి.. అవకాశాల్లేక తిరిగి వెళ్లే ఎందరినో తాను చూసినట్లు చెప్పారు. తాను పరిశ్రమలో స్థిరపడితే.. అవకాశాల కోసం వచ్చే వారికి సాయం చేయాలని తాను ఎప్పటి నుంచో అనుకున్నట్లు చెప్పిన కిరణ్ అబ్బవరం.. 'ఈ రోజు అభిమానుల దయతో నాకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చింది. అందుకే సినిమా మీద ప్రేమతో



ఇండస్ట్రీకి వచ్చి ఆర్థికంగా ఇబ్బందులు పడే 10 మందికి సాయం చేయాలని డిసైడ్ అయ్యా. ప్రతి ఏటా అలాంటి పది మందికి అన్ని వసతులు సమకూరేలా చేస్తా. ఫ్యూచర్ లో మరింత ఎదిగితే 100 మందిని అయినా చూసుకోవటానికి సిద్ధంగా ఉన్నా. ఇది నా బాధ్యతగా భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు ఆయన మీద అందరి చూపు పడేలా చేసిందని చెప్పాలి. సినిమాలలో ఛాన్సు రావటం చాలా కష్టమని..ఇండస్ట్రీకి వెళ్తానంటే ఇంట్లో వాళ్లు కూడా ఒప్పుకోరని చెప్పారు.

## ప్యాన్ ఇండియా మూవీకి ఇన్ని చిక్కులా



సలార్ విలన్ పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో మోహన్ లాల్ హీరోగా నిర్మించిన ఎల్2 ఎంపురాన్ (లూసిఫర్ సీక్వెల్) కు సంబంధించి ఇప్పటిదాకా ప్రమోషన్లు ఊపందుకోకపోవడం అభిమానులను టెన్షన్ కు గురి చేస్తోంది. ఇతర భాషల సంగతమేమో కానీ మళయాలంలోనూ ఇలాంటి పరిస్థితి ఉండటం చూసి ఖంగారు పడుతున్నారు. ఎస్ఎస్ఎంబి 29 షూటింగ్ కోసం మహేష్ బాబు, రాజమౌళితో బిజీగా ఉన్న పృథ్వీరాజ్ వీటిని పట్టించుకునే స్టేజిలో లేకపోవడంతో నిర్మాణ సంస్థ మీదే ఒత్తిడి ఉంది. మల్లువుడ్ టాక్ ప్రకారం ఎల్2 పబ్లిసిటీ ఇంకా మొదలుకాకపోవడానికి కారణం బిజినెస్ డీల్సేనట. ఇప్పటిదాకా ఓటిటి ఒప్పందం జరగలేదని, నిర్మాత అడుగుతున్న దానికి డిజిటల్ కంపెనీలు ఆఫర్ చేస్తున్న మొత్తానికి చాలా వ్యత్యాసం ఉండటం వల్లే పెండింగ్ లో ఉంచారని అంటున్నారు. పైగా లైకా ప్రొడక్షన్ కావడంతో లాల్ సలామ్, ఇండియన్ 2, విడాముయార్చికి సంబంధించిన నష్టాల లావాదేవీలు పెండింగ్ లో ఉన్నాయట. దీంతో బయ్యర్ల నుంచి సహకారం సరిగా లేకపోవడంతో థియేటర్ అగ్రిమెంట్లలో ఆలస్యమవుతోందని తెలిసింది. ఈ జాప్యం వల్ల తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలో అధిక శాతం స్క్రీన్లు పోటీలో ఉన్న రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్, వీరధీర శూర పార్ట్ 2 లాక్ చేసుకుంటున్నాయి. ఇంతకీ ఎల్2 ఎంపురాన్ మార్చి 27 వస్తుందా అంటే అందులో డౌట్ అక్కర్లేదని కేరళ మీడియా చెబుతోంది. కానీ క్రమంగా అనుమానాలైతే పెరుగుతున్నాయి. మల్లువుడ్ టాక్ ప్రకారం ఎల్2 పబ్లిసిటీ ఇంకా మొదలుకాకపోవడానికి కారణం బిజినెస్ డీల్సేనట. ఇప్పటిదాకా ఓటిటి ఒప్పందం జరగలేదని, నిర్మాత అడుగుతున్న దానికి డిజిటల్ కంపెనీలు ఆఫర్ చేస్తున్న మొత్తానికి చాలా వ్యత్యాసం ఉండటం వల్లే పెండింగ్ లో ఉంచారని అంటున్నారు. పైగా లైకా ప్రొడక్షన్ కావడంతో లాల్ సలామ్, ఇండియన్ 2, విడాముయార్చికి సంబంధించిన నష్టాల లావాదేవీలు పెండింగ్ లో ఉన్నాయట. దీంతో బయ్యర్ల నుంచి సహకారం సరిగా లేకపోవడంతో థియేటర్ అగ్రిమెంట్లలో ఆలస్యమవుతోందని తెలిసింది.

## ఊహించనంత వేగంగా అఖిల్ సినిమా!



ఏడాదిన్నర పాటు అభిమానులను వెయిటింగ్‌లో ఉంచిన అఖిల్ కొత్త సినిమా కొన్ని వారాల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. వినరో భాగ్యము విష్ణు కథ ఫేమ్ మురళికిషోర్ అబ్బురు దర్శకత్వంలో రూపొందే ఈ ప్యాన్ ఇండియా మూవీకి లెనిన్ పేరుని ఖరారు చేశారు. అయితే ఫ్యాన్స్ భావించినట్టు ఇది వచ్చే సంవత్సరం దాకా ఎదురు చూసే అవసరం లేని ఇన్ సైడ్ టాక్. ఎల్లుండి నుంచి మొదలుపెట్టబోయే షెడ్యూల్ ని ఏకధాటిగా 20 రోజుల పాటు కొనసాగించి 50 శాతం షూటింగ్ పూర్తి చేస్తారని తెలిసింది.

విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా వీలైనంత అధిక శాతం తెలుగు రాష్ట్రాల్లోనే చిత్రీకరణ జరపనున్నారట. ఇప్పుడు వేసుకున్న ప్లానింగ్ ప్రకారం అయితే లెనిన్ 2025 దసరా బరిలో దింపొచ్చు. ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వనప్పటికీ ఆ దిశగానే ప్రణాళిక వేసుకున్నట్టు తెలిసింది. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ యాక్షన్ డ్రామా రాయలసీమ నేపథ్యంలో ఉంటుందనే టాక్ ఉంది కానీ ఇంకా నిర్ధారణగా తెలియాల్సి ఉంది. ఇందులో విలన్ గా స్కామ్ 1992 ఫేమ్ ప్రతీక్ గాంధీ నటిస్తారనే ప్రచారం ఉన్నా ఇంకా కన్ఫర్మ్ కాలేదు. తమిళ నటుడు విక్రాంత్ కూడా లిస్టులో ఉన్నాడు. మంచి ఎమోషన్ తో కూడిన లవ్ స్టోరీ ఇందులో ఉంటుందని, అఖిల్ ఇప్పటిదాకా టచ్ చేయని విభిన్నమైన జానరని అంటున్నారు.

Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com